సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
శనివారం 8 జూన్ 2024 పేజీలు 8


### ఎల్బీనగర్ నియోజకవర్గంలో

# పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ప్రైవేటు పాఠశాలలు

- విద్యాశాఖ నుండి అనుమతులు లేకుండానే పాఠశాలలో అడ్మిషన్లు
- దోపిడీకి సిద్ధమైన ప్రైవేటు విద్యా సంస్థలు
- పాఠశాల పేరు బ్రాండ్ ను బట్టి ఎల్ కే జీ కి 50 వేలు- అపై క్లాసులకు 4 లక్షల వరకు డిమాండ్
- జిల్లా స్థాయి అధికారుల ఉత్తర్వులను బేఖాతర్ చేస్తున్నా మండల స్థాయి అధికారులు
- చోద్యం చూస్తున్న విద్యాశాఖ



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఇప్పటికే పుట్టగొడుగుల్లా కార్పొరేట్ విద్యాసంస్థలు నెలకొన్నాయి. పైగా ఈ విద్యా సంవత్సరం కాలనీ కొక ప్రైవేట్ విద్యాసంస్థ లు పుట్టుకొస్తున్నాయి. రాష్ట్రప్రభుత్వం నుండి ఏ విధమైన అనుమతులు లేకుండానే ఈ సంస్థలుపెద్ద భవనాలకు ప్రైవేటు పాఠశాల బోర్డు పెడుతూ, కలర్ ఫుల్ బ్రోచర్లు పంపిణీ చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నారు. పెద్ద పెద్ద భవనాలు లీజుకు తీసుకొని ఏదేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్నారు. కొన్ని కొన్ని పాఠశాలలు ఒక అడుగు ముందుకు వేసి ఏడవ తరగతి వరకు అనుమతులు పొంది పదవ తరగతి వరకు అడ్మిషన్లు తీసుకుంటున్నారు. స్టేట్ సిలబస్ కు దరఖాస్తు చేసుకొని సిబిఎస్ఇ ఐ సి ఎస్ ఈ పేరిట విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు. ఈ తరహా దోపిడీపై పలు సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన్నా ఎలాంటి తనిఖీలు లేకుండానే అమ్మమ్మాలు దండుకుంటూ మిగతా 7లో

### అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు

# పాటించాలి

### గుంటి జంగయ్యనగర్‌లో సిసి రోడ్డు పనుల పరిశీలనలో ఎమ్మెల్యే దేవిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివి జన్ పరిధిలోని గుంటి జంగయ్యనగర్ కాలనీ లో నూతనంగా నిర్మించదలచిన సిసి రోడ్డు పనులను అధికారులతో కలిసి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పరిశీలించారు. గత కొన్ని నెలల క్రితమే ఇక్కడ డ్రైనేజీ పనులు పూర్తి చేయడం జరిగిందనినూతన సిసి రోడ్డు పను ల్లో భాగంగా ఎక్కడ ఇబ్బందులు లేకుండా పనులు చేయాలనిఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదేశించారు. సిసి రోడ్డు పనుల్లోభాగంగా ఎత్తు పల్లాలు సరిగ్గా చూసుకొని పనులు ప్రా రంభం చేయాలని తెలిపారు. అభివృద్ధి పను ల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరే టర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, జిహెచ్ఎమ్‌సి అధికా రులు రఫి, ప్రజ్ఞ, కాలనీ అసోసియేషన్ అధ్యక్షు లు యంజుల సుధాకర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## వానాకాలం ఇబ్బందులు లేకుండా చూడండి

### అధికారులను కోరిన కార్పొరేటర్ దేదీప్య



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వర్షాకాలం సమీపిస్తుండడంతో ఈ వానాకాలంలో ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు ఏర్పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వెంగళరావునగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ సంబంధిత అధికారులను కోరారు. ఈ మేరకు గురువారం ఉదయం ఆమె డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ మసీదు గడ్డ, టవర్ గల్లీ, చర్చిలేన్, మధురానగర్ మెట్రో స్టేషన్ పక్కన తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె నీళ్లు నిలిచి ఉండే ప్రాంతాలను గుర్తించి వాటికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని సంభందిత సిబ్బందికి సూచించారు. పర్యటనలో కార్పొరేటర్ వెంట జీహెచ్ఎంసీ ఈఈ రాజ్‌కుమార్, డీఈ రాంచందర్ రాజు, వర్క్ఇన్స్‌పెక్టర్, బీఆర్ఎస్ నేతలు సమద్, బాలు రజక, యాదగిరి తదితరులున్నారు.

# ఆరు గ్యారంటీలు అమలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- కాంగ్రెస్ హయాంలోనే అమరవీరులకు గుర్తింపు
- వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుంది
- మహిళలకు, నిరుపేదలకు పథకాల వర్తింపు
- ఎంపీగా ఓడినా ప్రజల కోసం పనిచేస్తా
- పట్నం సునీత మహేందర్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని వికారాబాద్ జెడ్పి చైర్ పర్సన్, మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెంట్ సభ్యురాలు సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గం చెందిన పలువురు నాయకులు కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో సునీత మహేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టానం, సీఎం రేవంత్ రెడ్డి తనకు మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీ చేసేందుకు కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం కల్పించారని వారికి నేను రుణపడి ఉంటానని స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా రాష్ట్ర వ్యాప్తంగా మిగతా 7లో

## నీట్ విద్యార్థులకు సన్మానం



**మక్తల్ మేజర్ న్యూస్ :** మక్తల్ పట్టణంలోని అక్షర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని జె. ప్రీతి కాత్యాయని డా,, శ్రీకాంత్ 603 /720 మొదటి ప్రయత్నం లోనే, యస్.యస్.సి బ్యాచ్ 2021-22 మరియు నవజ రాణి %ణ/శీ% అనంత్ రెడ్డి 539 /720 యస్.యస్.సి బ్యాచ్-2020- 2021 జాతీయస్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నీట్ 2024 ఫలితాలలో అద్భుతమైన ఫలితాలను సాధించడం సంతోషదాయకమనీ పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ బృందం విద్యార్థుల్ని ఘనంగా సన్మానించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయ బృందం కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి కారు బోల్తా



**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణానికి చెందిన కౌసల్య షాపింగ్ మాల్ రమేష్ కుటుంబ సభ్యులతో కలిసి మద్దిమడుగు పోయి వస్తుండగా కుమ్మరోనిపల్లి కి అతి సమీపంలో గల బ్రిడ్జి లో బోల్తా పడి నాది అతివేగంతో వచ్చిన కారు ఆ బ్రిడ్జిలో పడిపోయింది ఇద్దరు ముగ్గురికి గాయాలయ్యాయి నట్లు సమాచారం వారిని అచ్చంపేట ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించినారు.

## మర్రిపల్లిలో నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మర్రిపల్లితండాలో నర్సరీ, పంచాయతీ రికార్డులు, పాఠశాలను ఎంపీడీవో ఇసాక్ హుసేన్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారంలో భాగంగా గ్రామపంచాయతీలకు ఇచ్చిన టార్గెట్ ప్రకారం మొక్కలు నాటాలని అన్నారు. నర్సరీలో పిచ్చి మొక్కలను తొలగించి ఏపుగా పెగిన మొక్కల వేర్లు భూమిలోకి వెళ్లకుండా మొక్కలను గ్రీడింగ్, సిట్టింగ్ చేయాలని అన్నారు. వర్షకాలం కావడంతో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పశువుల తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం..



**వెల్దండ :** బక్రీద్ పండుగ అనే పద్యంలో గ్రామీణ ప్రాంతాల నుండి పశువులను కఠిన చర్యలు తీసుకుంటామని వెల్దండ హెడ్ కానిస్టేబుల్ శంకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం వెల్దండ మండలం కొట్ర గేట్ వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా శంకర్ రెడ్డి మాట్లాడుతూ. బక్రీద్ సందర్భంగా పశువులు తరలించకుండా వాహనాల తనిఖీ చేస్తున్నందున వాహనదారులు తనిఖీకి సహకరించాలన్నారు. తనిఖీ లలో సిబ్బంది కృష్ణ తదితరులు ఉన్నారు.

# రైతులకు నకిలి విత్తనాలు అమ్మితే చర్యలు

**- విివ్యవసాయశాఖ అధికారి చిన్న హుస్సేన్ యాదవ్**



**చారకొండ:** మేజర్ న్యూస్(జూన్ 7) మండలంలో రైతులకు నకిలి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకొంటామని మండల వ్యవసాయశాఖ అధికారి చిన్న హుస్సేన్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఫర్టిలైజర్ డీలర్లకు సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి మండల వ్యవసాయశాఖ అధికారి చిన్నహుసేన్ యాదవ్ హాజరై మాట్లాడారు. ప్రతి విత్తన డీలర్ తమ వద్ద వున్న విత్తనాలు కంపెని వారిగా ఎంత స్టాక్ వున్నది. ఎంత అమ్మకాలు జరిగినవి, ఎంత నిలువ వున్నది వాటి వివరాలను ప్రతి రోజు మండల వ్యవసాయశాఖ అధికారికి తెలియ జేయాలని అన్నారు. ప్రతి రోజు స్టాక్ బోర్డును అప్డేట్ చేయాలని స్టాక్ రిజిస్టర్ లో వున్న వివరాలు స్టాక్ బోర్డుకు సరిపోవాలని అన్నారు. వ్యాలిడిటి వున్నవి మాత్రమే అమ్మాలని వ్యాలిడిటి ముగిసినవి అమ్మితే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీలర్ వద్ద స్టాక్ ఎక్కడి నుండి వచ్చినవి వాటి వివరాలతో పాటు ఇన్వాయిస్లు, కంపెనీ సోర్స్ సర్టిఫికెట్ తప్పని సరిగా వుండాలని డీలర్లకు సూచించారు. మిత్తనాలు ఎమ్మార్పీ ధరలకంటే ఎక్కువ ధరలకు అమ్మితే వారిపై చర్యలు తీసుకొంటామని అన్నారు. గ్రామాల్లో ఎవరైన ఇతర ప్రాంతాల నుండి వచ్చి విత్తనాలు అమ్మితే మండల వ్యవసాయశాఖ అధికారికి లేదా ఎస్ఐ గారికి సమాచారం అందించాలని అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య - ఎంపీడీవో ఆంజనేయులు

**- పాఠశాలకు ఏకరూప దుస్తులు పంపిణీ**



**లింగాల, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య ఉంటుందని పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పిం చాలని ఎంపీడీవో ఆంజనేయులు అన్నారు. శుక్రవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా లింగాలలోని అభివృద్ధి వనరుల కేంద్రంలో జిలుగు పల్లి తండా, బాకారం, రాంపూర్, కేసీ తాండ, సూరాపూర్ ,ఎంసీ తాండ ,మానాజీపేట గ్రామాల పాఠశాలకు విద్యార్థులకు ఇవ్వడం కోసం ఏకరూప దుస్తులను ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కోసం ప్రభుత్వం కృషి చేస్తూ కల్పిస్తున్న మౌలిక వసతులను విద్యార్థులు సద్వినియోగపరచుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన మధ్యాహ్న భోజనం, ఏకరూప దుస్తుల పంపిణీ ,ఉచిత పుస్తకాలు ,నోట్ బుక్కులు, విద్యార్థుల చదువులు రాణించేందుకు ప్రభుత్వ చేయూత అందిస్తున్నదని అన్నారు. బడి బయట పిల్లలను బడిలో చేర్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పాఠశాలలకు ఈనెల 12 పాఠశాలల పునః ప్రారంభం నాటికి అన్ని పాఠశాలలకు ఏకరూప దుస్తులు అందజేయనున్నట్లు ఎంఈఓ చంద్రుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం బాలస్వామి, లింగాల ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పర్వతాలు, మహిళా శక్తి కుట్టు కేంద్రం మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్రూం కాలనీ సమస్యలు పరిష్కరించాలి

**- జడ్పీ చైర్మన్ కు వినతి పత్రం అందజేసిన డబుల్ బెడ్రూం కాలనీవాసులు**



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో మిషన్ భగీరథ మంచినీటి సమస్య పరిష్కారానికి, సెప్టిక్ ట్యాంక్ నిర్మాణానికి జిల్లా పరిషత్ నుండి నిధులు మంజూరు చేయాలని డబుల్ బెడ్రూం కాలనీవాసులు జడ్పీ చైర్మన్ ఆర్.లోక్ నాథ్ రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయానికి కాలనీవాసులు వెళ్లి చైర్మన్ దృష్టికి డబుల్ బెడ్రూం కాలనీలో నెలకొన్న సమస్యలను వివరించారు. కాలనీలో కొన్ని బ్లాకులకు మాత్రమే మిషన్ భగీరథ మంచినీటి సౌకర్యం ఉందని, మిగతా బ్లాక్ లకు మంచినీటి సౌకర్యం లేక ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని, సిసి రోడ్లు, వీధిలైట్ల సమస్య ఉందని చెప్పారు. సెప్టిక్ ట్యాంక్ లేక బహిర్భూమికి పొలాల్లోకి వెళ్తున్నారని, రాత్రి సమయాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చైర్మన్ దృష్టికి తెచ్చారు. లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించిన మంచినీటి సౌకర్యం, డ్రైనేజీ సమస్య ఉండడంతో లబ్ధిదారులు డబుల్ బెడ్రూం కాలనీకి రావడం లేదని, వనపర్తి పట్టణంలోనే అద్దెకు ఉంటూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జడ్పీ నిధులు కేటాయించి మిషన్ భగీరథ పనులు, సెప్టిక్ ట్యాంక్ పనులు ప్రారంభించి కాలనీ సమస్యలు పరిష్కరించాలని జడ్పీ చైర్మన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సుధాకర్ రెడ్డి, మండ్ల రాజు, సాయిలీల, మునీరుద్దీన్, శ్రీనివాసులు, వినోద్, గౌడ్, రాజేశ్వరి, జమీల్ తదితరులు పాల్గొన్నారు.

## భారీగా బెల్లం పట్టివేత, ఇద్దరిపై కేసు నమోదు....



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** భారీగా సారా బెల్లం పట్టుబడిన సంఘటన కల్వకుర్తిలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి తెలిపిన వివరాలు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుర్మిద్ద క్రాస్ రోడ్డులో కారులో అక్రమంగా బెల్లం తరలిస్తున్నట్లు సమాచారం మేరకు ఎక్సైజ్ పోలీసులు నిఘా ఉంచి పట్టుకున్నట్లు సిఐ వెంకట్ రెడ్డి తెలిపారు. పట్టుబడిన కారులో 12బ్యాగుల్లో 360 కిలోల బెల్లం, 40 కిలోల అలం, నాలుగు లీటర్ల నాటుసారా గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు. బెల్లం, అలం, కారు విలువ రూ. 3 లక్షలు ఉంటుందన్నారు. కొత్తపల్లి తండాకు చెందిన కాట్రావత్ రవి, వెంకటాపూర్ తండాకు చెందిన జగన్ నాయక్ల పై కేసు నమోదు చేసినట్లు సిఐ వెంకట్ రెడ్డి తెలిపారు. బెల్లాన్ని వెంకటాపూర్ తండాకు తరలిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తనిఖీలో సిబ్బంది మహేష్, నార్య, రఘు, బిక్షపతి తదితరులు ఉన్నారు.

# ఏకరూప దుస్తులు అప్పగింత



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ప్రభుత్వం నుండి పంపిణీ చేయనున్న ఏకరూప దుస్తులను మండల మహిళా సమాఖ్య టైలర్ సభ్యులు అప్పగించిన క్లాత్ను కుట్టి శుక్రవారం మొత్తం 1169 యూనిఫాంలను మండల విద్యాధికారి శంకర్ నాయక్, ఎంపీడీవో ఇసాక్హుసేన్లకు అందజేయడం జరిగిందని ఏపిఎం బాలచందర్ తెలిపారు. ఈసందర్భంగా ఎంఈవో శంకర్ నాయక్ మాట్లాడుతూ ఒక జత యూనిఫామ్లు విద్యార్థులకు పంపిణీ చేయడానికి సిద్దంగా వున్నాయని అన్నారు. మిగత ఒక జత యూనిఫాం క్లాత్లను ప్రభుత్వం నుండి రాగానే మండల మహిళా సంఘాల టైలర్ సభ్యులకు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీఆర్పి యాదయ్య గౌడ్, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పడి ఆవు మృతి



**గండీడ్ మేజర్ న్యూస్:** శుక్రవారం కురిసిన భారీ వర్షానికి పిడుగు పడి ఆవు మృతి చెందిన ఘటన గండీడ్ గ్రామంలో జరిగింది. గండీడ్ గ్రామానికి వేపూరి చెన్నయ్య వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు అతనికి చెందిన ఆవు పిడుగుపాటుకు గురై మృతి చెందింది. ఆవు విలువ 60 వేల వరకు ఉంటుందని తమను ప్రభుత్వ ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.

# వివేక్ వెంకట స్వామికి మంత్రి పదవి ఇవ్వాలి

## వివేక్ సైనిక్ ఫౌండేషన్ ప్రతినిధుల విజ్ఞప్తి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ ఉద్యమకారుడు, పార్లమెంట్లో తెలంగాణ బిల్లు ఆమోదం పొందడంలో కీలక పాత్ర పోషించిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పదవి ఇవ్వాలని వివేక్ సైనిక్ ఫౌండేషన్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు శుక్రవారం హైదర్గూడా లోని ఎన్ ఎస్ ఎస్ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఫౌండేషన్ ప్రతినిధి మోహన్ రావు ,అడ్వైజర్లు ఎంఏ సిద్ధికి ,సుధాకర్ ,సభ్యులు సంపత్ తో కలిసి అధ్యక్షుడు కాలకోటి సత్యనారాయణ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీతో గడ్డం వెంకటస్వామి కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందని గుర్తు చేశారు. అటువంటి వారి కుటుంబంలోని మూడోతరానికి చెందిన వెంకటస్వామి కుమారుడు గడ్డం వంశీకృష్ణ సైతం ఇటీవల ఎంపీగా గెలిచాడని అన్నారు. వారి కుటుంబం అంబేద్కర్ విద్యాసంస్థలు నెలకొల్పి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని చెప్పారు. విశాఖ ఫౌండేషన్ తో ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపడుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు వెల్లడించారు. కనుక గొప్ప రాజకీయ, సామాజిక అనుభవం ఉన్న వివేక్ వెంకటస్వామికి త్వరలో జరగనున్న రాష్ట్రమంత్ర వర్గ విస్తరణలో అవకాశం కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ఎన్‌టియుసి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా దేగల సతీష్ బాబు నియామకం

## సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

### - ఐ.ఎన్.టి.యు.సి జాతీయ అధ్యక్షులు డా. అంబటి కృష్ణమూర్తి పిలుపు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : దేశంలోని సంఘటిత, అసంఘటిత కార్మికులు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని, వారి సమస్యల పరిష్కారానికి యువ ఐ.ఎన్.టి.యు.సి నేతలు కృషి చేయాలనీ ఐ.ఎన్.టి.యు.సి జాతీయ అధ్యక్షులు డా. అంబటి కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. బషీర్ బాగ్ లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా దేగల సతీష్ బాబు ను డా. అంబటి కృష్ణమూర్తి నియమించి, నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డా అంబటి కృష్ణమూర్తి మాట్లాడుతూ... కార్మికుల సరసమైన జీవన వేతనంతో స్థిరమైన ఆర్థిక వృద్ధి, వృత్తిపరమైన ఆరోగ్య భద్రత, సురక్షితమైన ఉపాధి మరియు అందరికీ సార్వత్రిక సామాజిక రక్షణ వంటి సమస్యలపై ఐ.ఎన్.టి.యు.సి అనేక విజయవంతమైన పోరాటాలు చేసి కార్మికుల హక్కుల రక్షణకు పాటుపడిందని తెలిపారు. దురదృష్టవశాత్తు నేటి నిరంకుశ కేంద్ర ప్రభుత్వ పాలకులు కార్మిక వ్యతరేక చట్టాలను తీసుకవచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని ఆవేదన చెందారు. కార్మికుల హక్కులను కాపాడే బాధ్యత ట్రేడ్ యూనియన్ నాయకులపైనే ఉందని చెప్పారు. కార్మికుల హక్కుల రక్షణకు దేశవ్యాప్తంగా బలమైన ఉద్యమాలు నిర్మించాలని డా. అంబటి కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. అనంతరం దేగల సతీష్ బాబు మాట్లాడుతూ... ఐ.ఎన్.టి.యు.సి నీ శక్తివంతమైన ట్రేడ్ యూనియన్ గా మార్చి ,నిర్మాణాత్మక పోరాటాలు చేపట్టి కార్మికుల ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారానికి శ్రద్ధతో కృషి చేస్తామన్నారు. కార్మికుల వేతనాలు, సామజిక భద్రత, పని పరిస్థితులు మరియు ఇతర ఉపాధి పరిస్థితులకు సంబంధించిన సమస్యలపై బలమైన పోరాటాలు నిర్వహించి, వాటిని పరిష్కరించేందుకు సమర్థవంతమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియామకం చేసిన డా. అంబటి కృష్ణమూర్తి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, తన భుజాలపై వేసిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరియు ఐ.ఎన్.టి.యు.సి బలోపేతానికి కృషి చేయడంతోపాటు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడం కోసం అహర్నిశలు పని చేస్తానని సతీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి జాతీయ కార్యదర్శి బి. నాగరాజు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గూడా ఐలయ్య గౌడ్, నేతలు జేమ్స్, గురు ప్రసాద్ రావు, క్రిష్ణా రెడ్డి, వికాస్ సింగ్, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గాలి వానకు విరిగిన చెట్లు...తెగి పడిన విద్యుత్ వైర్లు

## -యుద్ధప్రాతిపదికన తొలగింపజేసి, విద్యుత్ పునరుద్ధరింపజేసిన కాలనీ నేతలు

## -అభినందించిన కాలనీ వాసులు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: ఉన్నట్లుండి ఒక్కసారిగా బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీలో పలు చెట్లు నేల కూలాయి. గట్టిగా వీచిన గాలి వాటానికి కొన్ని చెట్లు విరిగి విద్యుత్ తీగలమీద పడడంతో తీగలు తెగి విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. దీంతో హుటాహుటిన రంగంలోకి దిగిన కాలనీ సంక్షేమ సమితి నేతలు బుధవారం రాత్రి యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా వారు విరిగి పడిన చెట్లను తొలగింపజేసి, విద్యుత్ తీగలను సరిదిద్ది విద్యుత్‌ను పునరుద్ధరింపజేశారు. కొద్ది



సమయంలోనే కాలనీలో విద్యుత్ సరఫరా యధావిధిగా కొనసాగేలా చేయగలిగారు. ఈ విషయంలో కాలనీ సంక్షేమ సమితి వారు తీసుకున్న జాగ్రత్తలు, చేసిన కృషి పట్ల కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. సంక్షేమ సమితి వారిని ఈ సందర్భంగా వారు అభినందించారు.

# జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్‌ను కలిసిన కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్



కాప్రా, మేజర్ న్యూస్.. చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ శుక్రవారం జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ ని జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చర్లపల్లి డివిజన్లో నెలకొన్న సమస్యలపై వినతి పత్రంఅందజేశారు. . ప్రధానంగా చర్లపల్లి లోని హిందూ ముస్లిం క్రిస్టియన్ మతాలవారికి గ్రేవ్ యార్డ్ నిర్మించాలని గతంలోని ప్రతిపాదనలు పెట్టామని ఎలక్షన్ కోడ్ వల్ల ఇలాంటి పనులు జరగకపోవడం వల్ల జాప్యం జరిగిందని ప్రస్తుతం ఎలక్షన్ కోడ్ ముగిసినందున గ్రేవ్ యార్డ్ కు అనుమతులు మంజూరు చేసి వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ ని కోరారు.సానుకూలంగా స్పందించిన కమిషనర్ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కి సమస్యను వివరించి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# వాసా ఫౌండేషన్ పురస్కారాలు ప్రదానం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : వాసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో డా.వాసా ప్రభావతి శాస్త్రి జయంతి సందర్భంగా ఆచార్య ముదిగొండ శివప్రసాద్‌కు జీవన సాఫల్యప్రతిభాపురస్కారాన్ని ప్రదానం చేసారు. గురుదేవోభవ పురస్కారాన్ని ప్రొ.కోలవెన్ను మలయవాసిని కి ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. డా.కేవీరమణాచారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. డా.వాసాప్రకాశ్–జే.మీనాక్షి(ఫౌండేషన్ వ్యవస్థాపకులు),మద్దాళి రఘురామ్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.ఈ సందర్భంగా కవులు,కథారచయితలను సత్కరించారు .డా.వాణిబండారం, డా.వోలేటి పార్వతీశం, శైలజమిత్ర, గుడిపాటి, పొత్తూరి సుబ్బారావులు అతిథులుగా పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ కోదండరామ్‌ను కలిసిన ఉద్యమ కారులు



అల్లాపూర్, మేజర్ న్యూస్ : తెలంగాణ మాల మహానాడు తెలంగాణ ఉద్యమ సమయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి నాగరాజు, మాజీ పొలిట్ బ్యూరో సభ్యుడు బీరకాయల మధుసూదన్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రొఫెసర్ కోదండ రామ్ సారును సన్మానించడం జరిగింది. అలాగే ప్రొఫెసర్ కోదండ రామ్ తెలంగాణ ఉద్యమ సమయంలో చురుకుగా పాల్గొన్న తెలంగాణ మాల మహానాడు యాక్షన్ టీం సభ్యులను కోదండ రామ్ సార్ సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కోదండరాం సారుకు హృదయపూర్వక ధన్యవాదాలు, యాక్షన్ టీం సభ్యులను ఉద్యమకారులుగా గుర్తించినందుకుగాను జై భీమ్ తెలియజేస్తున్నాము. ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు యాక్షన్ టీం జై భీమ్ యాదగిరి కేసుమొల్ల తలారి గోపాల్, చింత తిరుపతి, నీరటి మహేష్, పావుటూరి నాగరాజు, ఇమ్మడి శ్రీనివాసులు, మరియు తలారి సైదన్న (సాయి ) పాల్గొనడం జరిగింది.

# నెక్సస్ హైదరాబాద్ మాల్‌లో లెగో ప్లేగ్రౌండ్

## జూన్ 7 నుంచి 16వ తేదీ వరకు - 5 నుంచి 14 ఏళ్ల పిల్లలకు అవకాశం



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఈ వేసవిలో పిల్లలలో సృజనాత్మకతను వెలికి తీయడమే లక్ష్యంగా నెక్సస్ హైదరాబాద్ మాల్లో లెగో ప్లేగ్రౌండ్ ఏర్పాటు చేశారు. ఈ ప్లే గ్రౌండ్ జూన్ 7 నుంచి 16వ తేదీ వరకు ఉంటుంది. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు తెరిచి ఉంటుంది. 5 నుంచి 14 ఏళ్ల పిల్లలందరికీ ఈ ప్లేగ్రౌండ్లోకి అవ కాశం ఉంది. హైదరాబాద్ మాల్లో ఆడేందుకు, సమయాన్ని వెచ్చించేందుకు వేసవి సెలవులు ఉత్తమ సమయం. ఆట అనేది కేవలం విశ్రాంతి కోసం మాత్రమే కాదు. ఇది ఒక సూపర్ పవర్. పిల్లలలో ఉత్సుకతను పెంచుతుంది. జీవితకాల అభ్యాస అనుభ వాలను అందిస్తుంది. లెగో బ్రిక్స్ పిల్లలలో సృజనాత్మకతను పెంచుతుంది. పిల్లలు ఔత్సాహిక వ్యోమగామి అయినా, సూపర్ హీరో అభిమాని అయినా, వర్ధమాన శాస్త్రవేత్త అయినా, హ్యారీ పోటర్ ప్రేమికుడు అయినా ఈ ప్లే గ్రౌండ్ ప్యాషన్ జోన్లు ప్రతి ఒక్కరికీ ఏదో ఒక దాన్ని అందిస్తుంది. సైన్స్, టెక్నాలజీ ఔత్సాహికులు లెగో స్టెమ్ ల్యాబ్ని అన్వేషించవచ్చు. నెక్సస్ హైదరాబాద్ మాల్లోని ఈ సంవత్సరం లెగో ప్లేగ్రౌండ్లో ఎన్నో ఆహ్లాదకరమైన విషయాలు ఉన్నాయి. ఫ్రెండ్స్ జోన్తో స్పేస్ సిటీ.. పిల్లలు సరికొత్త స్పేస్ బేస్ రూపొందించడానికి అవకాశం పొందుతారు. సూపర్ హీరో స్క్వాడ్ జోన్.. పిల్లలు తమ స్పేస్ బేస్ను చెడు శక్తుల నుంచి రక్షించుకోవడానికి, ఇష్టమైన నిన్జాస్, హ్యారీ పోటర్, స్టార్ వార్స్, మార్వెల్, డీసీ నుంచి సూపర్ హీరో స్పేస్షిప్స్, యాక్షన్ మెచ్లు మరిన్నింటితో నిండిన సూపర్ హీరో స్క్వాడ్ను నిర్మించే అవకాశాన్ని పొందుతారు. ఎక్స్ప్లోరర్స్ జోన్.. పిల్లలు తమకు ఇష్టమైన స్పేస్ ఎక్స్ప్లోరేషన్ వెహికల్స్ స్క్వాడ్ను నిర్మించవచ్చు. ఇక లెగో గుడ్డీస్.. పిల్లలందరూ వెళ్లేటప్పుడు

## ప్రారంభమైన హైదరాబాద్ జ్యువెలరీ పెరల్ జెమ్ ఫెయిర్ 2024



హైదరాబాద్, మేజర్ న్యూస్; ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న హైదరాబాద్ జ్యువెలరీ పెరల్ జెమ్ ఫెయిర్ (హెచ్ జెఎఫ్) యొక్క 16వ ఎడిషన్ నేడు హాల్ 4, హైటెక్స్ హైదరాబాద్లో ప్రారంభమైనది. హెచ్ జెఎఫ్2024 ను ఒక ప్రీమియర్ ఈవెంట్గా ఇన్ఫార్మా మార్కెట్స్, ఇండియా నిర్వహిస్తుంది. 2030 నాటికి రత్నాలు, ఆభరణాల ఎగుమతులను యుఎస్ 75 బిలియన్ డాలర్ల కు (రూ.6.2 లక్షల కోట్లు) పెంచాలనే భారతదేశం యొక్క ప్రతిష్టాత్మక లక్ష్యానికి ఇది మద్దతు ఇస్తుంది. ఈ ప్రతిష్టాత్మకమైన కార్యక్రమ ప్రారంభోత్సవం జె పరిమళ హనా నూతన్, ఐపీఎస్ , జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అడ్మినిస్ట్రేషన్, హైదరాబాద్ (టిబిసి ); మహేందర్ తాయల్, హెచ్ జె ఎంఏ అధ్యక్షుడు; కైలాష్ చరణ్ జీ, జంట నగరాల జ్యువెలర్ అసోసియేషన్ అధ్యక్షుడు; జగదీష్ పర్షద్ వర్మ, తెలంగాణ బులియన్, జెమ్ జ్యువెలరీ ఫెడరేషన్ ప్రెసిడెంట్; ముఖేష్ అగర్వాల్, ఎగ్జిబిషన్ కన్వీనర్, హెచ్ జె ఎంఏ; పరస్మల్ రాంకా, తెలంగాణ పాన్ బ్రోకర్ జ్యువెలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు; అశోక్ షెర్మల్ జైన్, అధ్యక్షుడు, పాట్ మార్కెట్ జ్యువెలర్స్ అసోసియేషన్; సచిన్ జైన్, రీజినల్ సీఈఓ వరల్డ్ గోల్డ్ కౌన్సిల్, ఇండియా; సుమేష్ వధేరా, మేనేజింగ్ డైరెక్టర్, ఏఓజె ; రాజేంద్ర జైన్, మేనేజింగ్ డైరెక్టర్, ఎస్ వి ఏ ఆర్ గ్రూప్; యోగేష్ ముద్రాస్, మేనేజింగ్ డైరెక్టర్, ఇన్ఫార్మా మార్కెట్స్ ఇండియా; పల్లవి మెహ్రా, సీనియర్ గ్రూప్ డైరెక్టర్, ఇన్ఫార్మా మార్కెట్స్ ఇన్ ఇండియా, పంకజ్ షెండే, గ్రూప్ డైరెక్టర్, ఇన్ఫార్మా మార్కెట్స్ ఇండియా. సమక్షంలో ఘనంగా జరిగింది. భారతదేశంలోని ఇన్ఫార్మా మార్కెట్స్ మేనేజింగ్ డైరెక్టర్ యోగేష్ ముద్రాస్ మాట్లాడుతూ మన సాంస్కృతిక వారసత్వంలో లోతుగా పాతుకుపోయినది రత్నాలు మరియు ఆభరణాల పరిశ్రమ. ఇది వినియోగం మరియు ఎగుమతి రెండింటిలోనూ కీలక పాత్ర పోషిస్తుంది. హైదరాబాద్ జ్యువెలరీ పెరల్ జెమ్ ఫెయిర్ వంటి ఈవెంట్లు ఈ రంగంలో భారతదేశం యొక్క నైపుణ్యాన్ని వెల్లడి చేస్తూనే ఉన్నాయి.. అని అన్నారు

## ఎన్డీఏ కూటమి విజయం దేశానికి గొప్ప మలుపు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కిందికుంట వాకర్స్ అసోసియేషన్ సీతారాం కొండపల్లి మాస్టర్ ఆధ్వర్యంలో దేశంలో ఎన్ డి ఏ కూటమి రావడం ఇరు రాష్ట్రాలకు శుభ పరిణామం అని తెలియజేసినారు. ఈ సందర్భంగా వారు కలిసి కేక్ కట్ చేసి స్వీట్స్ పంచుకొని సంబరాలు చేసుకున్నారు. అనంతరం బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సీతారామరాజు మాట్లాడుతూ మళ్లీ ప్రధాని మోడీ గారి నాయకత్వంలో దేశం అద్భుతంగా ముందుకు వెళుతుందని అన్నారు. శాంతిభద్రతలతోటి సుభిక్షంగా దేశం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## చామల కిరణ్ రెడ్డికి అభినందనల వెల్లువ



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :కర్మన్ ఘాట్ హనుమాన్ టెంపుల్ మాజీ ధర్మకర్త బసిగూడెం జంగారెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికైన శుభ సం దర్భంగా గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాతంగి యాదగిరి , జంగయ్య గౌడ్, గోపాల్ ముదిరాజ్ ,సోమనాథ్ రెడ్డి మొదలగు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'చిత్రాడ' కవితకు పురస్కారం



ముషీరాబాద్,మేజర్న్యూస్ : చిత్రాడ కిషోర్కుమార్(విజయవాడ)రాసిన 'మహా ప్రస్థానానికి మరో మహదారి'కవిత్వం వాసా ఫౌండేషన్ నిర్వహించిన కవితల పోటీలో ప్రత్యేక బహుమతిని గెలుచుకుంది. తెలంగాణప్రభుత్వ పూర్వ సలహా దారు ,రిటైర్డ్ ఐఏఎస్ డా.కేవీ రమణాచారి చేతులమీదుగా చిత్రాడ నగదు పుర స్కారాన్ని అందుకున్నారు. 'చిత్రాడ'ను డా.కేవీ అభినందించారు. డా.వాసా ప్ర కాశ్ ,కే.మీనాక్షి ఈ పోటీలను డా.వాసా ప్రభావతి శాస్త్రి జయంతిని పురస్కరిం చు కుని నిర్వహించారు. బహుమతులను త్యాగరాయగానసభలో ప్రదానం చేసారు.



కేవీ రమణారావుకు అరుదైన గౌరవం : భారత్ ఆర్ట్స్ ,ఏబీసీ ఫౌండేషన్ అధినేత కేవీ రమణారావుసార్క్ జర్నలిస్టు ఫోరంలో పాల్గొన్నారు. నేపాల్డిప్యూటి ప్రైమినిస్టర్ నారాయణ్ ఖాజీ, నేపాల్ మాజీ అధ్యక్షురాలు బిద్యాదేవి భండారిలతో కలసి ఒకే వేదికను కేవీ రమణారావు , నసీరుద్దీన్, యుసుఫుద్దీన్లు పంచుకున్నారు. కేవీరమణారావును అతిథులు అభినందించారు. –ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్

## 9న 'సుస్వరసుగుణ కళాభారతి'



ముషీరాబాద్,మేజర్న్యూస్ : సుస్వర సుగుణకళాభారతి వ్యవస్థాపకులు డా.రవిమన్యు ఆధ్వర్యంలో లవకుశ సినిమా స్వర్ణోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ వేడుక త్యాగరాయగానసభలో ఈనెల 9న మధ్యాహ్నం 1గం.–రాత్రి 9గం.వరకు ఈ సంబరాలు జరుగుతాయి.గాంధీనగర్ కార్పొరేటర్ ఏ.పావనీ–వినయ్కుమార్ దంపతులను,అఖిల రాజేష్ దంపతులను, రంగనాథ్,స్వామి రెడ్డిలను ఈ కార్యక్ర మంలో సత్కరించనున్నారు ఈ సందర్భంగా సినీసంగీత విభావరి ఉంటుంది

## హెచ్ 1 బి వీసాల పేరిట రూ 78 లక్షలకు టోకరా

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : వీసాల పేరిట అమాయకుల నుండి డబ్బులు వసూలు చేసి తప్పించుకు తిరుగుతున్న ' అనగా కెరియర్ సొల్యూషన్ ' సంస్థ ప్రతినిధులను గురువారం అరెస్టు చేసినట్టుగా నారాయణగూడ ఎస్సై షఫీ తెలిపారు. వివరాల్లోకెళ్తే.... గత నెల మే 22న శేరి లింగంపల్లి కి చెందిన సిహెచ్ సురేష్ తన భార్య హరిత హెచ్ 1 బి వీసా కోసం ఫేస్బుక్ ద్వారా హిమాయత్ నగర్ లోని అనగా కెరియర్ సొల్యూషన్ ను సంప్రదించారని తెలిపారు. ఈ విషయంపై సంస్థ చైర్మన్ శిల్పా దేశ్పాండే, ఎండి ప్రశాంత్ శర్మ తన భార్యకు హెచ్1 వీసాను తెప్పిస్తామని చెప్పి ఆమె వద్ద నుంచి రూ.7 లక్షలు వసూలు చేశారన్నారు. అనంతరం రోజులు గడుస్తున్న వీసా ఇవ్వకపోవడంతో తమ డబ్బులను రిఫండ్ చేయాలని వారిని కోరార న్నారు. రిఫండ్ చేసేందుకు ఒప్పుకున్న సంస్థ ప్రతినిధులు వారిని రోజుల తరబడి తిప్పుతూ... చివరకు ఫోన్లను స్విచాఫ్ చేసుకున్నారని తెలిపారు. జరిగిన మోసంపై వారు స్టేషన్ ను ఆశ్రయించగా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు. అనంతరం ఈస్ట్ జోన్ ఏసిపి శంకర్, ఇన్స్పెక్టర్ యు చంద్రశేఖర్ల సూచన మేరకు తాము రంగంలోకి దిగి జూన్ 6న ఇరువురిని అల్కాపురి లోని తమ అపార్ట్మెంట్లో అరెస్టు చేశామని తెలిపారు. ఈ మోసంపై వారిరువురిని లోతుగా విచారించగా, వీసాల పేరిట అనేక మందిని మోసం చేసి దాదాపుగా రూ. 78 లక్షలు కొట్టేసినట్టు తెలిసిందని అన్నారు. కేసును త్వరగా ఛేదించిన ఎస్సై షఫీ ఇతర పోలీస్ సిబ్బందిని ఏసిపి శంకర్ అభినందించినట్లు తెలిపారు.



కాప్రా, మేజర్ న్యూస్..శ్రీరంగగిరిపై రంగనాథస్వామి నవమ వార్షిక బ్రహ్మోత్సవాలలో రెండవ రోజు ఉదయం సుప్రభాత సేవతో నేటి ఉత్సవ కార్యక్రమం మొదలైంది.ఉదయం ప్రభాత ఆరాధన అనంతరం తిరుప్పావై, ప్రాబోదకి ఆరగింపు చేశారు ధ్వజారోహణం కార్యక్రమానికి ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్లు.జె.ప్రభుదాస్ .దేవేందర్ రెడ్డి స్వామివారి సేవా కైంకర్యంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, గంధం నాగేశ్వర్ రావు ,ఆకుల మహేందర్, జంపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బంగారయ్యశర్మకు సత్కారం



ముషీరాబాద్/రవీంద్రభారతి, మేజర్న్యూస్ : సిద్దేంద్ర ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకు రాలు కళాస్రవంతి డా.దేవసేన ఆధ్వర్యంలో 42వ వార్షికోత్సవ వేడుకలు పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆధ్యాత్మికవేత్త వశర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మను ఘనంగా సత్కరించారు.రేణుక ప్రభాకర్ శిష్యబృందం చే కూచిపూడి నృత్యోత్సవం జరిగింది. డా.ఈదా శ్యామ్యూల్రెడ్డి,శ్రీకాంత్రెడ్డిలు అతిథులుగా పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్.



**గద్వాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శకు వెళ్ళిన జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత. స్థానిక మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ తో కలిసి ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. అక్కడ వైద్య సిబ్బంది రిజిస్టర్ పట్టికను పరిశీలించి,రోగుల వివరాలను ఆసుపత్రి సుపర్ డెంట్ నవీన్ క్రాంతి ని సరిత అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వస్తే డాక్టర్లు, సిబ్బంది పట్టించుకుంటున్నారా అంటూ గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే రోగులను,గర్భిణి స్త్రీలను జెడ్పి చైర్ పర్సన్ సరిత ఆప్యాయంగా మాట్లాడుతూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వార్డ్ లలో అడ్మిషన్ ఉన్న రోగులకు చికిత్స అందించడంలో వైద్య సిబ్బంది ఎలా స్పందిస్తూన్నారో,సమయానికి వైద్య సేవలు అందిస్తున్నార రోగులను అడిగి తెలుసుకుని, వైద్య సిబ్బంది సమయం పాలన పాటిస్తూ,రోగులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సిబ్బందికి హెచ్చరించారు. అలాగే ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సంబంధించిన పూర్తి వివరాలు,సిబ్బందికి సంబంధించిన కాంట్రాక్టు ఏజెన్సీల వివరాలు అందజేయాలని జెడ్పి చైర్ పర్సన్ సరిత సూపరిడెంట్ నవీన్ క్రాంతి కి తెలిపారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు టిపిసిసి సభ్యులు గంజిపేట్ శంకర్,మధుసూదన్ బాబు,కౌన్సిలర్ నరహరి గౌడ్,ఎల్లప్ప,మహ్మద్ ఇసాక్, డిటిడిసి నర్సింహులు, నాగేంద్ర యాదవ్, జమ్మిచేడు సురేష్,కొటేష్, ఆనంద్,కొత్త గణేష్,దినేష్, బి.ఆర్.ఇమ్మనేయిల్, సి.వై.అనిల్,కురవ శ్రీనివాసులు,కుమ్మరి నారాయణ, తిమ్మయ్య, జమ్మిచేడు రాము, రవి ఉన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కాలేజీ అడ్మిషన్ ప్రక్రియను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి ఏబీవీపీ నగర కార్యదర్శి వంశీ




**మక్తల్ మేజర్ న్యూస్ :** మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు 2024-25 విద్యాసంవత్సరానికై ఆన్లైన్ అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైందని జూన్ 14వ తేదీ వరకు ఈ ప్రక్రియ ఉంటుందని మఖ్తల్ పట్టణ వివిధ గ్రామాల మండలాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏబీవీపీ నగర కార్యదర్శి వంశీ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోసం ఎన్నో ఏళ్ళుగా సుదీర్ఘ పోరాటం చేసిన తరువాత వచ్చిన ఈ సువర్ణావకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కళాశాల నిర్వహణకు సంబంధించిన అన్ని రకాల ఏర్పాట్లను వెంటనే పూర్తి చేసేలా చూడాలని సూచించామని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంబంధిత అధికారులు కూడా సానుకూలంగా స్పందించినట్లు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నగర్ ఉపాధ్యక్షుడు నిఖిల్,సంయుక్త కార్యదర్శి వినయ్, శరణ్,రాజు పాల్గొన్నారు.

## మూగజీవాలను అక్రమంగా రవాణా చేసే వారిపై కఠిన చర్యలు - జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** ఎవరైనా అనుమతులు లేకుండా పశువులను అక్రమంగా రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమంగా పశువులను రవాణా చేసే అవకాశం ఉన్నందున, పోలీసులు, పశుసంవర్ధక శాఖ అధికారుల సమన్వయంతో జిల్లాలో మూడు చెక్ పోస్ట్ ల ను నిర్వహించి ఎలాంటి అక్రమ తరలింపునకు పాల్పడకుండా ముందస్తుగా పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. బక్రీద్ పండుగను శాంతి పూర్వకంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం గట్టి ప్రణాళికలతో కార్యచరణ సిద్ధం చేస్తున్నట్లు ఆమె తెలిపారు. జిల్లాలో గోపాల్పేట మండలంలోని బుద్దారం గండి దగ్గర, పెద్దమందడి మండలం నేషనల్ హైవే మోజర్ల దగ్గర, పెబ్బేరు బైపాస్ దగ్గర చెక్ పోస్టులు ఏర్పాటు చేసి నిరంతరం వాహనాల తనిఖీలు చేపడుతున్నట్లు ఆమె వెల్లడించారు. జిల్లాలోని ప్రధాన పశువుల సంతలో పశువుల రవాణాకు కావాల్సిన అనుమతి పత్రాలు తనిఖీలు నిర్వహించి, అనుమతులు లేని వాటిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. పశువులను ఒకచోట నుండి మరొక చోటికి తరలించడానికి పశువైద్యాధికారి ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా వెంట ఉండాలన్నారు. పశువుల సంతలో కొనుగోలు చేసిన పశువులను తీసుకొని వస్తున్నట్లయితే వాటిని అమ్మినా వారి వివరాలు, సంబంధిత పశువైద్యాధికారి ధ్రువీకరించిన ఆరోగ్య, రవాణాకు అనుమతి పత్రాలను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రవాణా చేస్తున్న సమయంలో పశువులకు ఎలాంటి హాని తలపెట్టిన, హింసించిన చట్టప్రకారం తరలిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకునే అధికారం పోలీసులకు, పశుసంవర్ధక శాఖ అధికారులకు ఉంటుందన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ప్రజలు చట్టపరమైన నిబంధనలు పాటిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులకు సహకరించాలని సూచించారు. పండగలు పూర్తయ్యే వరకు అదనంగా పెట్రోలింగ్ వాహనాలతో జిల్లా అంతటా నిఘా పెట్టినట్లు తెలిపారు. జిల్లా ప్రజలకు శాంతి పూర్వకమైన వాతావరణం కల్పించేందుకు జిల్లా పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారన్నారు. శాంతిభద్రతల సమస్యలు లేని జిల్లాగా గుర్తింపు పొందడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతతో జిల్లా అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఎవరైనా అనుమతులు లేకుండా పశువులను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు దృష్టికి వస్తే సంబంధిత పోలీసులకు, 100, లేదా కంట్రోల్ రూమ్ 63039 23200 కు సమాచారం అందించాలని ఆమె అన్నారు.

## గాదిర్యాల్ లో శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ హుండీ లెక్కింపు





**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** మహమ్మదాబాద్ మండల పరిధిలోని గాదిర్యాల్ లో గత మూడు రోజులుగా జరిగిన హనుమాన్ జయంతి ఉత్సవాలను రథోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకుగాను సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ గ్రామ ప్రజా ప్రతినిధుల సమక్షంలో కంకణం కట్టుకొని ఉత్సవాల్లో పనిచేసిన కార్యకర్తలను ఘనంగా సన్మానించారు. సందర్భంగా ఆలయం హుండీని లెక్కించగా 2 లక్షల 16 వేలు నగదు వచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటరామ్ రెడ్డి. ఉప సర్పంచ్ రామకృష్ణ. ఎంపిటిసి కోట్ల రాములమ్మ. గోపాల్ టీచర్. హనుమయ్య టీచర్. అంజనా చారి. సి బాలరాజ్. లక్ష్మీ కాంత్ రెడ్డి. చౌదరి నారాయణ. పుట్టి శంకరయ్య. శీలం హనుమయ్య. కోమటి నారాయణ. కోమటి సురేష్.%ఎష్ట్ర% శ్రీనివాసులు. కటికే చందర్.గుండల కృష్ణయ్య. కోమటి కృష్ణయ్య. డి కృష్ణయ్య. కె శ్రీనివాసులు. బుగ్గయ్య. మేస్త్రి హనుమయ్య.%జు%. అంజిలయ్య. గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఐజా మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ప్రభాకర్



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లాలోని ఐజ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా వేణి సోంపురం గ్రామానికి చెందిన యం ప్రభాకర్ కు అలంపూర్ మాజీ శాసనసభ్యులు సెక్రెటరీ ఎస్ ఏ సంపత్ కుమార్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత శాసనసభ మరియు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చేసిన విస్తృత సేవలకు గుర్తింపుగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవి వచ్చిందని తెలియజేశారు. పార్టీకి ఇప్పటి వరకు చేసిన సేవలకు ఇది మంచి గుర్తింపు అని రాబోయే కాలంలో యువతను కాంగ్రెస్ పార్టీ తరపున పని చేసేలా నా శాయశక్తులా కృషి చేయాలని అన్నారు అనంతరం ప్రభాకర్ మాట్లాడుతూ నాకు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవి ఇచ్చినందుకు గాను మాజీ శాసనసభ్యులు సంపత్ కుమార్, రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు షేక్షవలి, జిల్లా యన్ ఎస్ యూ ఐ నాయకులు దీపక్ మరియు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకం వచ్చి ఇంత పెద్ద బాధ్యతను అప్పగించినందుకు నా శాయశక్తుల పార్టీ కోసమే కృషి చేస్తానని అన్నారు అనంతరం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రభాకర్ ను యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్తీక్, సంపత్ కుమార్, రాజు మరియు నవీన్ లు సన్మానించడం జరిగింది.

## విట్లాపూర్ లో పిడుగు పడి ఇద్దరు మృతి





**దామరగిద్ధ మేజర్ న్యూస్ :** విఠలాపూర్ గ్రామంలో మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో భారీ వర్షానికి పిడుగుపాటుకు ఇద్దరు వేరు వేరు కుటుంబాల్లో మృతి చెందిన సంఘట చోటుచేసుకుంది గ్రామస్తుల కథనం ప్రకారం బోరబండ ఆశన్న (58 )బోరబండ కౌసల్య (54 )వీరు ఆశన్న పొలంలో పత్తి విత్తనాలు నాటేందుకెళ్ళి వర్షం రావడం తో చెట్టు కింద కూర్చున్న సమయంలో పిడుగు పడి ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది స్వల్ప గాయాలతో మృతుడు బోరబండ ఆశన్న భార్య సైదలమ్మ కు ఎడమ చేతు కాలడం ఆశన్న మనుమరాలు శ్రావణి 9 సంవత్సరాలు చేతులు కాలి కలడం జరిగింది వీరి మరణాలతో ఇరు కుటుంబాలు విషాదఛాయలు అలుముకున్నాయి.

## పాఠశాల మౌలిక వసతులపై నివేదిక తయారు చేయండి..



**వెల్దండ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు తగు నివేదిక తయారు చేయాలని ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి . ఎంఈఓ శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం వెల్దండ మండలం పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల పాఠశాలల హెచ్ఎంలచే సమావేశం నిర్వహించారు. ఇప్పటికే ప్రభుత్వం ద్వారా పాఠశాల అకౌంట్లో రూ. 25 వేల జమ చేయడం జరిగిందన్నారు. కొన్ని పాఠశాలలో అవసరమైన ఇప్పటికే జరిగాయన్నారు. పాఠశాలలో అవసరమైన మరిన్ని వసతుల కల్పనకు నివేదిక రూపొందించి త్వరగా అందజేయాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు ,ఉపాధ్యాయులు, పాఠశాలల చైర్మన్ లు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్ నియోజకవర్గంలో
# పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ప్రైవేటు పాఠశాలలు

**మొదటి పేజీ తరువాయి :**
ఉన్నత అధికారులకు ఫైల్ పంపిస్తున్నా మండల అధికారులు. ఈ తరహాలో నే ఎల్బీనగర్ నియోజకవర్గంలో గల్లీకొక ప్రైవేటు పాఠశాలలు పుట్టుకొస్తున్నాయి. ఈ విద్యా సంస్థలో మొదటి తరగతి నుంచి పదవ తరగతి వరకు అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. దాదావు 50 వేలరూపాయల నుంచి 80 వేల వరకు తరగతుల వారీగా ఫీజులు ఫిక్స్ చేసి అడ్మిషన్లు తీసుకుంటున్నారు. పాఠశాలల పేరు బ్రాండ్ ను బట్టి ప్రైవేటు యాజమాన్యాలు 50 వేల నుంచి 4 లక్షల వరకు దండుకుంటున్నారనీ ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. వీటిపై మొదట్లోనే అధికారులు చర్యలు తీసుకోవాల్సిన విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్ర విమర్శలు వస్తున్నాయి. రాష్ట్రంలో ప్రైవేట్ విద్య నియంత్రణలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల బలహీనతలను ఆసరా చేసుకుని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నాయ్ . తల్లిదండ్రులు తమ పిల్లల ఫీజులు కట్టలేక ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్రంలో ప్రైవేటు విద్య రంగాని తక్షణమే నియంత్రించి కార్పొరేట్ దోపిడిని అరికట్టే బృాఎహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి విద్యా దోపిడినీ అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది.

# ఆరు గ్యారంటీలు అమలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి :** బిఆర్ఎస్ నాయకులే వారి ఓట్లు బిజెపికి వేయించారని అందు మూలంగానే తాను పరాజయం పాలయానని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో డిపాజిట్ రాని బిజెపి ఎలా గెలుపొందుతుందని అన్నారు. ఇక బిఆర్ఎస్ శకం ముగిసిపోయిందని ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే మేలు జరుగుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరుల కుటుంబాలను ఆదుకుంటారని అన్నారు. ఉద్యమంలో పోరాటం చేసిన ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీల హామీని నిలబెట్టుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. తాను ఎంపీగా ఓడిపోయినప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు . ప్రజల సమస్యల కోసం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ. ప్రజలకు సేవ చేస్తూ.. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు. నిరుపేదలకు న్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై బిజెపి, బిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం తగదన్నారు. ప్రజాక్షేత్రంలోనే ఉంటూ ప్రజలకు సేవ చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు, కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, కే రమేష్, రజిత ,జోజమ్మ, అరవింద్ రెడ్డి ,మేకల మైకల్ ,అబ్దుల్ బాకీ, శేఖర్ ఎక్స్ కౌన్సిలర్ ,శైలేష్ యాదవ్, పొడుగు అప్పారావు, ఫణి కుమార్, మాజీ అధ్యక్షుడు రాజేందర్, ఆసిఫ్ ,బాబ్జి కుమార్, బచ్చు మల్లి, రవికుమార్, నితీష్ గౌడ్, లుంగీ రాజు, సంధ్య గారు, సుందరి, లక్ష్మి అరవింద, సాయి తేజ గౌడ్ పొన్నం, రేణుక, విజయలక్ష్మి ,సుకన్య, తదితరులు కలిశారు..

# ఆకృతిచే ఘనంగా అక్కినేని శత జయంతి

● యువ హీరో వరుణ్ సందేష్‌కు అక్కినేని యువ ఎక్సలెన్స్ అవార్డు ●తెలుగు ప్రేక్షకుల అభిమాన నటుడు అక్కినేని : మురళీమోహన్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః చలనచిత్ర పరిశ్రమ మద్రాస్ నుంచి హైదరాబాద్‌కు తీసుకురావడంలో కీలక పాత్ర వహించిన మహా నటుడు అక్కినేని నాగేశ్వర్‌రావు అని ప్రముఖ సినీ నటుడు యం. మురళీమోహన్ అన్నారు. ప్రముఖ సంస్థ ఆకృతి ఆద్వర్యంలో శుక్రవారం జూబ్లి హిల్స్ ఫిలింనగర్ ఛాంబర్‌లో జరిగిన అక్కినేని శత జయంతి, అక్కినేని యువ హీరోగా ఎనభై సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆకృతి ఏర్పాటు చేసిన అక్కినేని యువ ఎక్సలెన్స్అవార్డు ను ప్రముఖ యువ హీరో వరుణ్ సందేష్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నటుడు మురళీమోహన్ వరుణ్ సందేష్‌కు అవార్డు ప్రధానం చేసి ప్రసంగించారు. ఎనభై సంవత్సరాల సుధీర్ఘ ప్రస్థానంలో అక్కినేని ఎన్నో అపురూపమయిన పాత్రలు ధరించి తెలుగు ప్రేక్షకుల అభిమాన నటుడు అయ్యారన్నారు. కేవలం ఆయన కోసమే సృష్టించిన పాత్రలు ఎన్నో ఉన్నాయంటు ప్రస్తుతించారు. దేవదాస్ పాత్రను చేసిన ఇతర భాషా నటులు కూడా ఆయన నటనకు నీరాజనాలు పలికిన సందర్భాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. ఒక పరిపూర్ణ వ్యక్తిత్వం కల్గిన గొప్ప వ్యక్తి కూడా అంటూ ప్రశంసించారు. సభను ప్రారంభించిన టి పిసిసి ప్రచార కమిటి కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా మాట్లాడుతూ అక్కినేని తన నటనతో ఎందరికో ఆరాధ్యుడు అయ్యారన్నారు. ఆయన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం ఎన్నో అత్యున్నత పురస్కారాల తో గౌరవించిందన్నారు. ఈ సందర్భంగా వరుణ్ సందేష్ లాంటి యువ నటున్ని గుర్తించి సత్కరించడం సంతోషకరం అన్నారు. ప్రముఖ సినీ



దర్శకుడు రేలంగి నరసింహారావు మాట్లాడుతూ అక్కినేని ఒక హీరోగా సినీ రంగ ప్రవేశ దినం రోజున వరుణ్ సందేష్ లాంటి ఒక యువ హీరోకు అక్కినేని పురస్కారం ఇవ్వడం ఎంతో అవుచిత్యంగా ఉందన్నారు. అవార్డులను రూపకల్పన చేయడంలో ఆకృతి విశేషమైన అనుభవం ఉందన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న నిర్మాతల మండలి కార్యదర్శి ప్రసన్నకుమార్ ప్రసంగిస్తు అక్కినేని, ఎన్టీఆర్ ఇద్దరు తెలుగు పరిశ్రమను అత్యున్నత స్థాయి లో నిలబెట్టిన మహానటులు అంటూ ప్రశంసించారు. వరుణ్ సందేష్ ప్రతి స్పందన తెలియజేస్తు ఈ అవార్డ్‌ను ఒక మహానటుడి ఆశీర్వాదంగా స్వీకరిస్తున్నాను అంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఆకృతి సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రి కె.వి. కృష్ణకుమారి, జూబ్లి హిల్స్ వాసవి క్లబ్ స్థాపక అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వర్‌రావు, సినీ దర్శకుడు రాజేష్ పాల్గొన్నారు.

# ఆపద అని వచ్చిన వారిని అక్కున చేర్చుకుని ఆదుకునే గొప్ప నేత ఎస్.కె.ఆర్

## – మాడ్గుల మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక రాములు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 06): పేదల అభ్యున్నతి, ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా దశాబ్దాల రాజకీయజీవితంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని కొండల్‌రెడ్డి ఆపద అని వచ్చినవారిని అక్కున చేర్చుకొని ఆదుకుంటారని మాడ్గుల తాజా మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు అన్నారు. పదవులతో నిమిత్తం లేకుండ సేవలందిస్తున్న ఎస్.కె.ఆర్ భావి రాజకీయాల్లో ఉన్నత పదవులు అధిరోహించి పేదలకు మేలు చేస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మాడ్గుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని కొండల్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించినట్లు మాజీ ఉపసర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎస్‌కెఆర్ అభిమానులు, కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హైద్రాబాద్‌లోని ఆయన నివాసానికి చేరుకొని కొండల్‌రెడ్డిని పూలమాలలు, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు మిద్దె రాములు వివరించారు. ఈ సందర్భంగా తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినట్లు మాజీ ఉపసర్పంచ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొజ్జ సాయిరెడ్డి, పల్లె జంగయ్యగౌడ్, బావండ్లపల్లి నర్సింహ్మా, కోనాపురం రాజు, కోనాపురం రమేష్ మాజీ వార్డుసభ్యులు జడల యాదయ్య తదితరులు పాల్గొన్నట్లు మాజీ ఉపసర్పంచ్ రాములు తెలిపారు.

## క్రీడా రంగాన్ని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది
### – ఛామల కిరణ్ కుమార్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఈ రోజు 47 వ జాతీయ త్రోబాల్ ఛాంపియన్ షిప్ 2024 రెండవ రోజు పోటీలలో భాగంగా కేరళ, రాజస్థాన్ లీగ్ ను భువనగిరి పార్లమెంట్ సభ్యులు ఛామల కిరణ్ కుమార్ రెడ్డి , జాతీయ త్రో బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామన్ సాహ్ని , తెలంగాణ త్రో బాల్ అసోసియేషన్ అధ్యక్షులు, ఆర్గనైజింగ్ చైర్మన్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం ప్రారంభించారు . ఈ సందర్భంగా ఛామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని, క్రీడా రంగాన్ని అభివృాఎద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృాఎషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ కృాఎష్ణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రవి కుమార్, ఉపాధ్యక్షులు కృాఎష్ణ రాజ్పుత్, చిత్ర షినోయ్, శ్వేతా రెడ్డి, కోశాధికారి జమీల్, కోచ్ లు, జాతీయ రిఫరీ బోర్డు, దేశంలోని 26 రాష్టాలకు సంబంధించిన త్రో బాల్ జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి
## -ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి శారద జాస్తి



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: విద్యార్థులు చదువుల్లోనే కాకుండా క్రీడల్లోనూ రాణించాలని ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి శారద జాస్తి సూచించారు. వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ప్రతి ఏటా మాదిరిగానే 13 సంవత్సరాల లోపు బాల బాలికలకు 45 రోజుల పాటు నిర్వహించిన షటిల్ బ్యాడ్మింటన్ శిక్షణా తరగతుల ముగింపు ఉత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అంతర్జాతీయ షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి శారద జాస్తి మాట్లాడుతూ విద్యార్థులు చదువు సంధ్యలతోపాటు ఆట పాటల్లో రాణించాలని సూచించారు. కాలనీ అసోసియేషన్ వారు బాల బాలికలను ప్రోత్సహిస్తూ ప్రతియేటా ఈ విధంగా క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. అనంతరం ఈ క్యాంపులో పాల్గొన్న 45 మంది విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సమితి అధ్యక్షులు కోడే సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి మన్నె కళ్యాణ చక్రవర్తి, ఉపాధ్యక్షులు, కోశాధికారితోపాటు మహిళా విభాగం సభ్యులు, కార్యవర్గ సభ్యులు, రాజన్‌బాబు, శ్రీనివాస్, సుధాకర్, సీనియర్ ఆటగాళ్లు శేషు, ఆదినారాయణ, గోపాల్‌రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సమసమాజమే 'చిత్రాడ'.. 'నిశ్శబ్ద స్వప్నం'



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : 'నిశ్వబ్ద స్వప్నం' కవిత్వం పుస్తకాన్ని కవి చిత్రాడ కిషోర్‌కుమార్ వెలువరించారు. 135పేజీల ఈ పుస్తకంలో74 వచన కవితలు ఉన్నాయి. అబలలను రక్షించడానికి 'ఓ మూర్తీభవించిన మనీషి కావాలి, ఓ మానవత్వమున్న మనిషి రావాలి'అంటున్నాడు ఈ కవి(పే22). నాకూ దానం చెయ్యాలని వుంది అనే కవితలో అవయవదానంపై కవి ఆర్ద్రంగా స్పందించాడు. ముగింపులో 'కనీసం నా ఆత్మ నైనా ?'అని ముగించడం కొసమెరుపు! మూడొంతులు నీరున్న ఈ భూప్రపంచంలో ప్రకృతి పరమైన నీటిని కూడా నిత్యావసర సరుకులతో పాటు కొనుక్కుంటున్నామంటే ఇది విచిత్రం కాక మరేమిటి?(పే59)అని కవి పేర్కొనడంతో మనం ఆత్మవిమర్శలో పడిపోతాం. నీవు తెచ్చిన స్వరాజ్యం రాక్షసంగా వికృతంగా మారింది. గాంధీజీ 'నీవు మళ్ళీ రావాలి అంటాడు' కవి(పే73). యుద్ధ ప్రభావాల ప్రవాహానికి అతలాకుతలమౌతున్న మధ్యతరగతి మానవులు(పే105)కవి 'యుద్ధాలుండని దేశం కోసం' కలకంటున్నాడు. ఆకాశం ఏమం చీకటయ్యిందని అక్కడ ఎన్నో నక్షతాలు ఉన్నాయిగా. అక్కడ కూడా సిరివెన్నెల జల్లులు కుపించడానికి అకస్మాత్తుగా తరలి వెళ్ళిపోయావా ఓ కవీశ్వరా.. అంటూ సిరివెన్నలను మనకు గుర్తుచేస్తాడుకవి చిత్రాడ. ఇలా పలు సమకాలీన అంశాలపై కవి తాజా స్పందనలను నిశ్శబ్దంగా అక్షర రూపం ఇచ్చాడు. ఆశావాదమే, అభ్యుదయమే ఈ కవి 'నిశ్శబ్ద స్వప్నం'

# హైకోర్టులో అడిషనల్ ఏజీ పోస్టును మాదిగలకు కేటాయించాలి

## మాదిగ రాజ్యాధికార పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు తిమ్మన నవీన్ రాజ్ మాదిగ డిమాండ్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా హైకోర్టులోని అడిషనల్ అడ్వకేట్ జనరల్ పోస్టును మాదిగలకు కేటాయించాలని మాదిగ రాజ్యాధికార పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు తిమ్మన నవీన్ రాజు మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు శక్రవారం బషీర్బాగ్, బాబు జగ్జీవన్ రామ్ స్టాచు ఎదుట ధర్నా చేయడం జరిగినది చేసిన విలేకరుల సమావేశంలో ఇతర నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మాదిగలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకొస్తే మాదిగలకు ఉన్నత పదవులు వస్తాయని ఆశించి తమ అంతా ఓట్లు వేశామని చెప్పారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా ఉన్న వినోద్ కుమార్ మాదిగల కోరిక మేరకు హైకోర్టులోని అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టును కేటాయించిన విషయం గుర్తించాలని తెలిపారు. ఇదే మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం సైతం హైకోర్టులోని అడిషనల్ అడ్వకేట్ జనరల్ మరియు ఇతర ఉన్నత పదవులు మాదిగలకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మాదిగ మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా తమ జాతికిచ్చిన హామీలు నెరవేర్చడంలో సానుకూల ప్రయత్నాలు చేయాలని విజ్ఞప్తి చేశారు. గత రెండు రోజుల క్రితం మినిస్టర్ కోటర్స్ లో మంత్రి దామోదర్ రాజనర్సింహని కలిసి మాదిగలకు ఉన్నత పదవుల హామీలపై చర్చించామని అన్నారు. ఈ విషయాలను తాను మరియు మరియు స్వయంగా తానే సీఎం గారికి లెటర్ రాస్తానని లెటర్ రాసి మాకు కూడా ఇవ్వడం జరిగినది 22 తారీకు నాడు లెటర్ ముఖ్యమంత్రి గారికి రాయడం జరిగినది అలాగే హైకోర్టు అడ్వకేట్ జనరల్ గారికి 27 మే 2024 మినిస్టర్ గారిచ్చిన లెటరు మేమే స్వయంగా హైకోర్టుకెళ్లి అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి ఎస్సీ ఎమ్మెల్యేలు ఈ విషయంపై సానుకూలంగా ఉన్నారు కావున అడిషనల్ అడ్వకేట్ జనరల్ మాదిగ కి ఇవ్వాలి గారికి ఇవ్వడం జరిగింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలనకు తీసుకెళ్తాననే హామీ ఇచ్చినట్లు తెలిపారు తాము రానున్న రెండు,మూడు రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఈ విషయంపై వినతి పత్రం అందజేస్తామని వెల్లడించారు. కనుక కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగల ఉన్నత పదవుల హామీని నెరవేర్చాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎమ్ ఎస్ ఎఫ్ అధ్యక్షులు బి ఉపేందర్, యువసేన సిటీ అధ్యక్షులు జయరామరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ తేజ ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ రంజిత్ సునీల్ సుమంత్ కుమార్ లింగాల తదితరులు పాల్గొన్నారు

# ఫతేనగర్ డివిజన్ అభివృద్ధి పనుల శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ సతీష్ గౌడ్

కూకట్ పల్లి మేజర్ న్యూస్, ఫతేనగర్ డివిజన్ జవహర్ కాలనీలో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తొమ్మిది లక్షలతో వేయనున్న డ్రైనేజీ పనులను కాలనీ వాసులతో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. కాలనీలో పాదయాత్ర చేశారు. ఇంకేమన్నా సమస్యలు ఉన్నాయని స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఇంకొద్ది బాగా డ్రైనేజీ లైన్ పెండింగ్ ఉందన్న కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే అక్కడున్న జలమండలి మేనేజర్ అనిల్ కుమార్ కి పెండింగ్లో పనులను ఉన్నాయో ఎంత నిధులు కావాలో అంచనాలు తయారు చేయమని కోరారు. కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో నిధులు మంజూరు చేయించుకొని పనులు పూర్తి చేస్తున్నామని అన్నారు. రానున్న వర్షాకాలంని దృష్టిలో పెట్టుకొని నాల రిటర్నింగ్ వాళ్ పనుల కొరకు అంచనాలు రెడీ చేయడం జరిగింది అని అన్నారు. అతి త్వరలో అవి కూడా మంజూరు చేసుకొని పనులు ప్రారంభిస్తామని



తెలిపారు. ఈ కార్యక్రమంలో కుక్కల రాము ముదిరాజ్, కుక్కల కీర్తి, వెంకటేష్ సుబ్బారాయుడు, విద్యాసాగర్, రాం నరసయ్య, శ్రీనివాస్ విజయ లక్ష్మి కమల,రాజు పాల్గొన్నారు...

# జలమండలి పూర్వపు అధికారుల ఆత్మీయ సమావేశం



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): జలమండలి ఓ అండ్ ఎం డివిజన్ – 7 మారేడ్ పల్లిలో పనిచేసి రిటైర్ అయిన అధికారులకు ఆత్మీయ సమావేశం జరిగింది. మహేంద్ర హిల్స్ లో జరిగిన ఈ కార్యక్రమం మారేడ్ పల్లి ప్రస్తుత జీఎం వినోద్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి డివిజన్ లో గతంలో జీఎం, డీజీఎం, మేనేజర్లుగా పనిచేసి పదవీ విరమణ పొందిన అధికారులంతా హాజరయ్యారు. ఇందులో ఇటీవలే ప్రాజెక్ట్ డైరెక్టర్ గా రిటైర్ అయిన శ్రీధర్ బాబు, వెంకటేశ్వర్లు, ఆనంద్ స్వరూప్, ప్రభాకర్ తదిరులున్నారు. వీరితో పాటు.. ప్రస్తుతం సీజీఎంగా పనిచేస్తున్న ప్రభు, డైరెక్టర్లు రవికుమార్, స్వామి తదితరులంతా హాజరయ్యారు. సమావేశంలో అందరూ కలుసుకుని తాము పనిచేసిన సమయంలో జరిగిన సన్నివేశాలు, గత స్మృతుల్ని నెమరు వేసుకున్నారు. సమావేశం అనంతరం పూర్వపు అధికారులతో పాటు.. వేసవిలో నీటి సరఫరా, ట్యాంకర్ మేనేజ్ మెంట్ నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులకు మెమొంటోలు అందించారు.

# ఎమ్ఎల్ఏ క్యాంపు కార్యాలయంలో డివిజన్ల వారి అభివృద్ధిపనులపై సమీక్షా సమావేశం

## పాల్గొన్న ఎంఎల్ఏ మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు

అల్వాల్., మేజర్ న్యూస్ : మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ★మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు బిఆర్ఎస్ సీనియర్ నాయకులతో మల్కాజ్గిరి లోని అన్ని డివిజన్ ల సమగ్ర అభివృద్ధికై అభివృద్ధి పనుల గురించి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ మల్కాజ్గిరి నియోజకవర్గం రైల్వే చక్రబంధం నుంచి విముక్తి కలిగించేందుకు రైల్వే ఉన్నతాధికారులకు , డ్రైనేజీ, త్రాగునీరు సమస్యల పరిష్కారానికి జలమండలి ఉన్నత అధికారులకు, పలు కాలనీలలో బాక్స్ డ్రైనేజీ, స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, బీటీ రోడ్లు కమ్యూనిటీ హాళ్లు నిర్మాణం, చెరువుల సుందరీకరణ, పార్కుల అభివృద్ధి, కూడలిల సుందరీకరణ, వంటి పలు అభివృద్ధి పనుల గురించి కులంకషంగా చర్చించి నూతన అభివృద్ధి ప్రతిపాదనలను సిద్ధం చేసి , టెండర్ అయి మధ్యలో ఆగిపోయిన పనులను పునరుద్ధరించుటకై , టెండరై ప్రారంభించబోయే పనుల కోసం , జరుగుతున్న పనులను, గురించి పలుమార్లు లేఖలు సంబంధిత ఉన్నత అధికారులకు, అందజేశానని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో జిహెచ్ఎంసి స్టాండింగ్



కౌన్సిల్ మెంబర్ అల్వాల్ కార్పొరేటర్ శ్రీమతి చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, జవహర్ నగర్ కార్పొరేటర్ మురుగేష్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్ధం పరశురాం రెడ్డి, రావుల అంజయ్య, జేఏసీ వెంకన్న, జీకే హనుమంతరావు, కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, కరంచంద్, చిన్న యాదవ్, శ్రీనివాస్ గౌడ్, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, శ్రీనివాసులు, మల్లేష్ గౌడ్, సయ్యద్ మోసిన్, బాలకృష్ణ, భాగ్యానంద్, ఉస్మాన్, ఇబ్రహీం, వంశీ, మహేష్, సూర్య ప్రకాష్, మల్లేష్ యాదవ్, సర్వే నరేష్ ,నరసింగరావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ బడులలో చేర్పించాలి

## ప్రధానోపాధ్యాయురాలు పద్మజాకుమారి



చార్మినార్, మేజర్ న్యూస్: హైదరాబాద్ జిల్లాలోని బహదూర్ పుర మండలంలో పురానాపూల్ ఎస్వీ నగర్ లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల అఫ్జల్ గంజ్ ప్రధానోపాధ్యాయురాలు పద్మజాకుమారి ఉపాధ్యాయులు డాక్టర్.ఎస్. విజయ భాస్కర్, శ్రీనివాస్, అశ్విని తదితరులు శుక్రవారం నాడు ఇంటింటికీ తిరుగుతూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. 2024-25 విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ ఉన్నత పాఠశాల అఫ్జల్ గంజ్ లో ఆంగ్ల మాధ్యమంలో ( ఇంగ్లీష్ మీడియంలో) పాఠాలను బోధించనున్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 6 నుండి 19 వరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లున్నారు.దీనిలోనే భాగంగా బ్యానర్లతో ర్యాలీ తీయడం కరపత్రాలు పంచడం ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం పెడ్తూ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన, కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయం, సైన్స్ ల్యాబ్, డిజిటల్ బోధన, ఏమి ఫీజు లేకుండా ఉచితంగా తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాల్లో బోధిస్తున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మీ పిల్లల్ని చేర్చండి

**--బంగారు భవిష్యత్తుకు బాటలు వేయండి : హెచ్. ఎమ్. ధనలక్ష్మి..**

**అల్వాల్లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బాడిబాట కార్యక్రమం**



అల్వాల్., మేజర్ న్యూస్,: ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తెచ్చేందుకు, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల శాతాన్ని పెంచడానికి బడిమానేషిన విద్యార్థులకు తిరిగి బడికి రప్పించేందుకు ప్రతి సంవత్సరం చేపడుతున్న బడిబాట కార్యక్రమం ఆల్వాల్ టెంపుల్ ఆల్వాల్ లో గల మండల ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దన లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో అన్ని వసతులు కల్పించబడతాయని, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, రెండు జతల యూనిఫామ్ డ్రెస్సులు, మధ్యాహ్నం బోఅత్యంత అనుభవం, అర్హత కలిగిన ఉపాధ్యాయులచే విద్యాభోదనగావించడం జరుగుతుందని ప్రచారం, బ్యానార్లను పట్టుకొని నిర్వహించారు. మి పిల్లలను, ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని తల్లి తండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్రవంతి, సంతోషి, సులోచన, పిల్లలు పాల్గొన్నారు.

సూర్య
సబ్-ఎడిటర్స్ కావలెను
'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072